www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 5 నవంబర్ 2023

5

ఏలూరు

ప్రమాదంలో యువకుడు దుర్మరణం

మృతుడు రహీం

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఏలూరు సమీపంలో జాతీయ రహదారిపై ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వద్ద శనివారం రాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం భీమడోలు మండలం కోడూరుపాడుకు చెందిన ఎస్.కె.రహీం (30) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో రహీం తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. రహీం మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలపై ప్రజారక్షణ భేరి

నేటి నుంచి జిల్లాలో ఐదురోజుల పాటు సిపిఎం బస్సు యాత్రలు

కుక్కునూరు, చించినాడ నుంచి విజయవాడ వరకూ కొనసాగింపు

ప్రజ సమస్యలే ప్రధాన ఎజెండాగా 15న బహిరంగ సభ

యాత్రలో పాల్గొననున్న సిపిఎం అగ్ర నేతలు

పలు ప్రాంతాల్లో సభలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో ప్రజాసమస్యలే అన్ని పార్టీల ఎజెండా కావాలని సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణభేరి బస్సుయాత్ర ఆదివారం ఏలూరు జిల్లాలో ప్రవేశించనుంది. కుక్కునూరు మండలంలో ప్రారంభమై ఏజెన్సీలో పర్యటించి జంగారెడ్డిగూడెం, చింతలపూడి మీదుగా ఏలూరు చేరుకుని, అక్కడి నుంచి విజయవాడ వైపు ఈ యాత్ర సాగనుంది. మరోయాత్ర ఈ నెల ఏడో తేదీ రాత్రి యలమంచిలి మండలం చించినాడ వద్ద పశ్చిమగోదావరి జిల్లాలోకి ప్రవేశించి నరసాపురం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం, భీమవరం, ఆకివీడు మీదుగా విజయవాడ సాగనుంది. ఈ సందర్భంగా పలుచోట్ల సభలు జరగనున్నాయి. యాత్రల్లో పాల్గొనున్న సిపిఎం అగ్ర నాయకులు జిల్లాలో కొండలా పేరుకుపోయిన సమస్యలపై తమ గళం విప్పనున్నారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని ప్రజాసమస్యలే రాజకీయ పార్టీల ప్రధాన ఎజెండాగా ఉండాలని నినదించనున్నారు. జిల్లా ప్రజానీకం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఒక్కసారి పరిశీలిస్తే పాలకుల తీరు ఏవిధంగా ఉందో, సిపిఎం ప్రజారక్షణ భేరి యాత్ర ఎందుకు చేపట్టిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఏలూరు జిల్లాలో ప్రధానమైన సమస్యల్లో పోలవరం నిర్వాసితుల సమస్య ఒకటి. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వందకుపైగా గ్రామాల్లో 20 వేలకుపైగా కుటుంబాలకు ఇప్పటికీ పునరావాస పరిహారం అందలేదు. ఇల్లుకు ఇల్లు నిర్మించలేదు. భూములకు ప్రకటించిన పరిహారం ఇవ్వలేదు. 18 ఏళ్లు నిండిన యువతకు పరిహారంపై పట్టించుకోవడం లేదు. నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండానే ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం ముందుకు సాగుతోంది. దీంతో ప్రతియేటా ఆగస్టులో వచ్చే వరదలకు నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలలు తరబడి కొండలు, గుట్టలపై తలదాచుకుంటున్నారు. ఆకలితో అలమటిస్తున్నారు. అయినప్పటికీ కేంద్రంలోని బిజెపి సర్కారుగానీ, రాష్ట్ర ప్రభుత్వంగానీ పట్టించుకోవడం లేదు. వచ్చే ఎన్నికల్లో నిర్వాసితుల సమస్యలే ప్రధాన ఎజెండాగా కొనసాగితే తప్ప సర్వం కోల్పోతున్న ఆదివాసీలకు న్యాయం జరిగే పరిస్థితి ఉండదు. పోలవరం నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాల్లో దాదాపు పది వేల ఎకరాల పోడుభూములను గిరిజనులు సాగుచేసుకుంటున్నారు. గిరిజనులకు హక్కులు కల్పించకుండా పాలకులు ఏళ్ల తరబడి వంచిస్తున్న పరిస్థితి ఉంది. అంతేకాకుండా బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, పోలవరం మండలాల్లో దాదాపు పది వేల ఎకరాల్లో ఎల్‌టిఆర్ భూములను గిరిజనులు ఎప్పటి నుంచో సాగు చేసుకుంటున్నారు. తాము సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని కోరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఆదివాసీలకు ఇవ్వాల్సిన ఉద్యోగాల విషయంలోనూ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గిరిజనుల సమస్యలే ప్రధాన ఎజెండాగా మారితేనే ఆదివాసీలకు న్యాయం జరిగే పరిస్థితి ఉంటుంది. ఇప్పటికే సవాలక్ష సమస్యలతో సతమతమవుతున్న గిరిజనులను మరింత ఇబ్బంది పెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయి. ఏజెన్సీ మండలం జీలుగుమిల్లిలో ఆయిల్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదన ముందుకు తెచ్చారు. దీన్ని వెంటనే విరమించుకునేలా చేయాల్సి ఉంది.

చింతలపూడి, గ్రీన్‌ఫీల్డ్ రైతులకు అన్యాయం

చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని గడిచిన పదేళ్లుగా బాధిత రైతులు ఆందోళన చేస్తున్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంగానీ, ప్రస్తుత వైసిపి పాలకులుగాని పట్టించుకున్న దాఖలాల్లేవు. చింతలపూడి ఎత్తిపోతల నిర్మాణం కూడా పూర్తిగా పడకేసింది. దీంతో మెట్ట ప్రాంతంలోని దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందని పరిస్థితి ఉంది. గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.50 లక్షల వరకూ పరిహారం ఇవ్వాలని ఏళ్లతరబడి ఆందోళనలు సాగుతున్నా పట్టించుకోని పరిస్థితి నెలకొంది. కొల్లేరును కాలుష్యం నుంచి కాపాడుకునేందుకు నిర్మిస్తామని చెప్పిన మూడు రెగ్యులేటర్ల నిర్మాణం ప్రారంభం కాలేదు. ఇవి వెంటనే నిర్మించాల్సి ఉంది. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించి మిగులు భూములను పేదలకు పంపిణీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఏలూరు, బుట్టాయగూడెంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా ఆసుపత్రిలో పడకల పెంపు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాల్సి ఉంది. జిల్లాలోని నాలుగు పట్టణాల్లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్యను చేరువ చేయాల్సి ఉన్నా పాలకులు పట్టించుకోవడం లేదు. జిల్లావ్యాప్తంగా ఆక్వా, కొబ్బరి, పామాయిల్, మొక్కజొన్న, మామిడి, కోకో వంటి వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, సుద్ద, గ్రానైట్ ఫ్యాక్టరీలు నిర్మించడం, మూతపడిన జ్యూట్, షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించాల్సిన అవశ్యకత ఉన్నా ప్రభుత్వాలకు పట్టడం లేదు. టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందించడం చేయాల్సి ఉన్నా పట్టించుకోని పరిస్థితి ఉంది. నిబంధనలకు విరుద్ధంగా ఆక్వా చెరువుల తవ్వకాలను ఆపాలి. స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించాల్సి ఉంది. జిల్లాలోని 65 వేల ఎకరాల అసైన్డ్ భూములు, ఎర్రకాల్వ రిజర్వాయర్ మిగులు భూములు, అటవీ భూములు, దళితులకు, పేదలకు పంపిణీ చేయాల్సి ఉంది. జిల్లాలోని ప్రజా సమస్యలన్నీ ఎన్నికల్లో ఎజెండాగా మారినప్పుడే ప్రజలకు న్యాయం జరగనుంది.

జంగారెడ్డిగూడెంలో పోస్టర్ ఆవిష్కరించిన నేతలు

బస్సుయాత్ర సాగేది ఇలా..

6.11.23

కుక్కునూరు, వేలేరుపాడు, కామయ్యపాలెం, జీలుగుమిల్లి, రెడ్డిగణపవరం, రామారావుపేట, బుట్టాయగూడెం, కన్నాపురం, పోలవరం, కొయ్యలగూడెంలో రాత్రి బస

7.11.23

కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, టి.నరసాపురం, చింతలపూడి, విజయరాయి, లింగపాలెం, ఏలూరులో రాత్రి బస

8.11.23

ఏలూరు, హనుమాన్ జంక్షన్

శ్రీకాకుళం నుంచి వచ్చే బస్సుయాత్ర షెడ్యూల్

9.11.23

ఉదయం 11 గంటలకు కలిదిండిలో సభ, ముదినేపల్లి, గుడివాడ మీదుగా విజయవాడ

సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

తల్లీ పిల్లల మరణాలపై శాఖాపరమైన దర్యాప్తు

సీనియర్ వైద్యాధికారితో విచారణ - కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశం

ప్రజాశక్తి - ఏలూరు

స్థానిక జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నవజాతి శిశువు మరణం, తల్లి, కవల పిల్లల మరణాలపై శాఖాపరమైన దర్యాప్తునకు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో శనివారం సంభవించిన నవజాతి శిశువు మరణం, తల్లి, కవల పిల్లల మరణాలపై జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డాక్టర్ బి.పాల్ సతీష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశిధర్‌తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరణాల పూర్వాపరాలపై సమగ్రంగా సీనియర్ వైద్యాధికారితో విచారణ నిర్వహిస్తామన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశిధర్ ఈ సంఘటనలకు సంబంధించి వివరించారు. ఎన్.అలేఖ్య (29) ఈ నెల 2న ఆసుపత్రిలో ప్రసవానికి చేరారని, ఆమె రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పరిశీలించి, 3వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ప్రసవానికి ఇంజెక్షన్ ఇచ్చారన్నారు. సిటిజి మిషన్ ద్వారా శిశువు గుండె వేగాన్ని పర్యవేక్షణలో ఉంచి సాధారణ ప్రసవం కోసం ప్రయత్నించారని, సఫలం కాకపోవడంతో ఆపరేషన్ ప్రారంభించారన్నారు. అయితే శిశువు తల ప్రసవానికి సిద్ధంగా ఉండడంతో సాధారణ ప్రసవం జరిగిందన్నారు. శిశువు శ్వాస ఇబ్బందితో ఆరోగ్యం కుంటుపడినట్లు ఎస్ఎన్‌సియూ మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్ గుర్తించి వెంటనే చిన్నపిల్లల వైద్య నిపుణుల పర్యవేక్షణలో వెంటిలేషన్‌లో చికిత్స అందించారని, మెరుగైన చికిత్సకు ఎన్ఐసియుకు తరలించేందుకు సిఫార్సు చేశామని తెలిపారు. అయితే శిశువు బంధువులు శనివారం ఉదయం 5.15 నిమిషాలకు ఆశ్రం ఆసుపత్రికి తీసుకెళ్తామని బయల్దేరారని, మార్గమధ్యంలోనే చిన్నారి మృతి చెందిందని వివరించారు. చికిత్స అందించడంలో వైద్యులు, సిబ్బంది నుంచి ఎటువంటి లోపమూ లేదని తెలిపారు.

తల్లి, బిడ్డల మరణంపై వివరణిస్తూ ఏలూరుకు చెందిన 33 వారాల గర్భిణీ తిరుమల దేవిని ఈ నెల 4న శనివారం తెల్లవారుజామున 1.10 నిమిషాలకు అపస్మారక స్థితిలో ఆసుపత్రికి తీసుకువచ్చారని, ఆమె నాడి బలహీనంగా ఉండి, శ్వాస 40 శాతంగా ఉందని, గర్భ శిశువుల గుండె చప్పుడు లేదని గుర్తించామని చెప్పారు. ఆమెను తీసుకురావడానికి 30 నిమిషాల ముందు ఫిట్స్ వచ్చాయని బంధువులు తెలిపారని, ఆమెకు వెంటనే చికిత్స అందించామని తెలిపారు. ఆసుపత్రిలో అడ్మిట్ అయిన తరువాత ఆమెకు మరోసారి ఫిట్స్ రావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లారన్నారు. అత్యవసర చికిత్స అందించామని, పరిస్థితి విషమించడంతో సిపిఆర్ కూడా చేశామన్నారు. అయినా ఫలితం లేకపోయిందని, ఆమె మరణించిందని చెప్పారు.

కొల్లేరులో అక్రమ తవ్వకాలు అడ్డుకోవాలి

సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు విరుద్ధం

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు న్యాయవాది జి.రోనాల్డ్ రాజు ఫిర్యాదు

ఏలూరు టౌన్ : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని కొల్లేరు నిషేధిత ప్రాంతంలో అక్రమంగా చేపల చెరువులు తవ్వుతున్నారని, ఇది సుప్రీంకోర్టు ఆదేశాలకు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులకు విరుద్ధమని ఏలూరుకు చెందిన హైకోర్టు న్యాయవాది జి.రోనాల్డ్ రాజు రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీకి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోగల ఏలూరు, ప.గో జిల్లా, మచిలీపట్నం జిల్లాల కలెక్టర్లకు, పర్యావరణ, అటవీశాఖ, రెవెన్యూ శాఖ, మత్స్య శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కొల్లేరు ప్రాంతంలోని 9 మండలాల్లో 76,243 ఎకరాల భూములు ఉన్నాయని, వివిధ ప్రపంచ దేశాలకు చెందిన 189 రకాల పక్షులు కొల్లేరులో సంచరిస్తున్నాయని వివరించారు. అయితే ఈ కొల్లేరు భూముల్లో అక్రమంగా చేపల చెరువులు తవ్వుతున్నారని, వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిఓ నెంబర్ 120, పర్యావరణ, అటవీ శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్ ప్రకారం కొల్లేరు నిషేధిత ప్రాంతంలో అక్రమంగా తవ్విన చేపల చెరువులను వెంటనే ధ్వంసం చేసి, తవ్వకుండా అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని, కొల్లేరు ప్రాంతాల కలెక్టర్లను కోరారు. లేకుంటే హైకోర్టులో కేసు వేసి విచారణ కోరతామని పేర్కొన్నారు. దీనిపై ఏలూరు ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలి ఏలూరు, కైకలూరు, మండవల్లి తహశీల్దార్లు తగిన చర్యలు తీసుకోవాలని, నివేదిక సమర్పించాలని కోరారు.

బిజెపికి కొమ్ముకాస్తున్న పార్టీలను వ్యతిరేకించాలి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజెపికి కొమ్ము కాసే పార్టీలను వ్యతిరేకించాలని ఈ నెల 15న విజయవాడలో ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో చలో విజయవాడ, బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండల కార్యదర్శి ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రవి మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర ఈ నెల 7వ తేదీ ఉదయం పది గంటలకు జంగారెడ్డిగూడెం చేరుకుంటుందని, బస్టాండ్ వద్ద సభ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ పి.సూర్యారావు, నేతలు ఎ.ప్రభాకర్‌రావు, జి.రాంబాబు, వి.నరసరావు, కె.స్టాలిన్ పాల్గొన్నారు.

జీలుగుమిల్లి: సిపిఎం ప్రజారక్షణ భేరి సభ ఈ నెల ఆరో తేదీ సోమవారం మధ్యాహ్నం జీలుగుమిల్లిలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ తెలిపారు. ప్రజా రక్షణ భేరి పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక రైస్‌మిల్ గ్రౌండ్లో బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. తెల్లం దుర్గారావు మాట్లాడుతూ బస్సు యాత్రకు గిరిజన సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలుకుతామన్నారు. కార్యక్రమంలో నేతలు నేలటూరి అప్పారావు, కొండలరావు, భీమశంకరం, నేలటూరి నిర్మల, సూర్యకుమారి, బి.రమణి, నగీన, రమణ పాల్గొన్నారు.

పోలవరం: ఈ నెల 6వ తేదీ సోమవారం పోలవరం విచ్చేస్తున్న ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గూడెల్లి వెంకటరావు అన్నారు. వింజరంలో పార్టీ సభ్యుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో దుగ్గిరాల సుబ్బాయమ్మ, కోవాసి గంగ, గోకిరి కృష్ణ పాల్గొన్నారు.

కలిదిండి: ప్రజారక్షణ భేరి ప్రచార యాత్ర ఈ నెల 9న కలిదిండి వస్తుందని సిపిఎం మండల కార్యదర్శి శేషపు మహంకాళిరావు తెలిపారు. ప్రధాన సెంటర్‌లో జరిగే సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీరవల్లి భాస్కరరావు, ముంగం సురేష్, దొంగ వెంకట సత్యన్నారాయణ, కుడిపూడి శ్రీనివాసరావు, వీరవల్లి వరలక్ష్మి, గద్దె అనిల్ కుమార్, రమేష్, కోటేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

కుక్కునూరు: ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ఈనెల 6న మండలంలోకి వస్తున్న సందర్భంగా జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎర్రంశెట్టి నాగేంద్రరావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మహబూబ్ పాషా, పట్ల లక్ష్మయ్య, వై.సాయి కిరణ్, వలీపాషా పాల్గొన్నారు.

చదువు పేదవాడి తలరాత మార్చే అస్త్రం

రూ.13 కోట్లతో నిర్మించిన గురుకుల బాలుర పాఠశాల ప్రారంభోత్సవంలో రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి నాగార్జున

ప్రజాశక్తి - చింతలపూడి

రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో సుమారు 76 శాతం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలకే అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున తెలిపారు. శనివారం చింతలపూడిలో సూమారు రూ.13 కోట్లతో నిర్మించిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల(బాలురు) పాఠశాల నూతన భవనాన్ని చింతలపూడి ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలీజా, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో నాగార్జున మాట్లాడుతూ గత నాలుగేళ్లలో వివిధ సంక్షేమ పథకాల కింద రూ.2 లక్షల 35 వేల కోట్లు విడుదల చేస్తే అందులో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలకు రూ.లక్షా 67 వేల కోట్లు అందించామన్నారు. జగనన్న ప్రభుత్వంలో సామాజిక న్యాయం సాధ్యమైందన్నారు. రాష్ట్రంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలు విరాజిల్లుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిక్షణం పేదవారి సంక్షేమం కోసం పరితపిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వారికి అందుతున్నాయో లేదో అనేది ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిశీలిస్తున్నారన్నారు. కొత్త చదువులతోనే పేదల తలరాతలు మారుతాయని భావించే ముఖ్యమంత్రి పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ గత నాలుగేళ్లలో ప్రతీ అడుగు ఆ దిశగానే వేస్తున్నారన్నారు. అనంతరం చింతలపూడి ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గత దశాబ్ధకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ గురుకుల పాఠశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి విద్యార్థులు, తల్లిదండ్రుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అదే విధంగా త్వరలోనే చింతలపూడిలో 100 పడకల ఆసుపత్రి కూడా నిర్మాణం పూర్తికావస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎంతో తపిస్తున్నారని ఆమేరకు సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రత్యేక వార్షిక క్యాలండరును అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్స్ కో-ఆర్డినేటర్ యన్.సంజీవరావు, ప్రిన్సిపల్ కిషోర్ కుమార్, తహశీల్దారు కృష్ణజ్యోతి, యంపిడిఒ మురళీకృష్ణ, లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, లేబర్ వెల్ఫేర్ వైస్ ఛైర్మన్ దయాల నవీన్, ఎపి క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ పండు జగదీష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సాయిబాబా, స్థానిక సర్పంచి యువరాజ్, అలుగు ఆనందశేఖర్, గిరిబాబు గౌడ్, కోటగిరి సురేష్, సాంఘీక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ జయప్రకాష్, చింతలపూడి నియోజకవర్గంలోని పలు మండలాల జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, పలువురు స్థానిక వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

కలెక్టర్‌పై మంత్రి ప్రశంసల జల్లు

జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పనితీరుపై రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖామంత్రి డా. మేరుగు నాగార్జున, చింతలపూడి ఎంఎల్ఎ ఉన్నమట్ల ఎలీజా ప్రసంశల జల్లు కురిపించారు. గురుకుల పాఠశాల పూర్తిచేయడానికి కలెక్టర్ ప్రత్యేకమైన చొరవ చూపించడం వల్ల భవనం నిర్మాణం త్వరగా పూరైందన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో ఉంచేందుకు తీసుకుంటున్న ప్రత్యేకమైన చొరవను ఆయన అభినందించారు.

ప్రజలకు సురక్షిత ప్రయాణ సేవలు అందించాలి

మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కె.విజయరాజు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రహదారి నిబంధనలను పాటిస్తూ, సురక్షిత ప్రయాణ సేవలను ప్రజలకు డ్రైవర్లు అందించాలని మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కె.విజయరాజు విజ్ఞప్తి చేశారు. ఏలూరు జూట్ మిల్ సెంటర్ దగ్గర ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రహదారి భద్రత అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయరాజు, నగర ట్రాఫిక్ సిఐ కెవిఎస్‌వి.ప్రసాద్ డ్రైవర్లనుద్దేశించి మాట్లాడుతూ రహదారి నిబంధనలను పాటించాలని, డ్రైవర్లు అందరూ యూనిఫామ్ ధరించాలని, లైసెన్స్ వాహన పత్రాలను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ రవాణా రంగ కార్మికులకు, వారి కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా సమగ్ర సంక్షేమ బోర్డును(వెల్ఫేర్ బోర్డు) ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రవాణా రంగ చట్ట సవరణ పెను ప్రమాదంగా మారిందని, రాష్ట్రంలో జిఓ నెంబర్ 21 వలన ఫైన్‌లు అనేక రెట్లు పెరిగిపోయాయని, పెంచిన రోడ్ టాక్స్‌ను, గ్రీన్ టాక్స్‌ను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ జిఎస్‌టి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన సదస్సులను ప్రభుత్వమే నిర్వహించాలని అమరావతి లారీ అసోసియేషన్ కార్యదర్శి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. రహదారి భద్రత అవగాహన సదస్సుకు ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుద్ధ నాగ సూరిబాబు, జె.గోపి, సిహెచ్.అమరకుమార్, జివి.రవీంద్రబాబు, ఎం.ఇస్సాకు, ఎ.జానుబాబు నాయకత్వం వహించారు. ఈ సదస్సుకు హాజరైన మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కె.విజయ రాజు, ఏలూరు నగర ట్రాఫిక్ సిఐ కెవిఎస్‌పి.ప్రసాద్‌లను శాలువాలు, బొకేలతో ఆటో యూనియన్ నాయకులు సన్మానించారు.

కార్మికులపై కార్గో పార్సిల్ భారం

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

కార్మిక సూపర్‌వైజర్లు కార్గో సేవలను కూడా కార్మికులపై రుద్ది ఆర్థిక భారాన్ని మోపుతున్నారని డిపో డిపిటిఒ తెలిపారు. పట్టణ ఎపిఎస్‌ఆర్‌టిసి బస్ డిపోలో దసరా సందర్భంగా మూడు రోజులు ఏలూరు డివిజన్‌లో జంగారెడ్డిగూడెం, నూజివీడు, ఏలూరు మూడు డిపోల ఆదాయం రూ.79 లక్షలు వచ్చిందని డిపో డిపిటిఒ బ్యానర్ ద్వారా తెలిపారు. అందుకు కార్మికులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్మికుడు మూడు పార్సిల్ బుక్ చేయాలని, లేనియెడల దాని విలువ కట్టాలని ఆదేశిస్తున్నారన్నారు. అంతేకాక కార్మికులకు రావలసిన పాత బకాయిలు ఇంత వరకు చెల్లించలేదని, మూడు కార్గో పార్సిల్ విలువ రూ.210 అని తెలిపారు. కార్గో సేవలు తమకు సంబంధం లేని విషయమని, దానిని మాపై బలవంతంగా రుద్దటం అన్యాయమని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. సిఐటియు కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని, కార్గో పార్సిల్ భారం కార్మికులపై ఉండరాదని అన్నారు.

పంచారామ క్షేత్రాల సందర్శనకు ప్రత్యేక బస్సులు

ఏలూరు అర్బన్ : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జిల్లా వ్యాప్తంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల నుంచి కార్తీకమాసం సందర్భంగా ఈనెల 19, 26, డిసెంబర్ 3, 10 తేదీలలో పంచారామ క్షేత్రాలకి ప్రతి ఆదివారం రాత్రి ప్రత్యేక బస్సులు నడపబడుచున్నాయని జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎన్‌విఆర్ వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ బస్సులు అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట మొత్తం ఐదు క్షేత్రాల దర్శనం అనంతరం గమ్యస్థానాలకు చేరుకుంటాయని, సూపర్ లగ్జరీ పెద్దలకు రూ.1,200, పిల్లలకు రూ.1000, అల్ట్రా డీలక్స్ పెద్దలకి రూ.1,100, పిల్లలకి రూ.850, ఎక్స్‌ప్రెస్ పెద్దలకు రూ.1000, పిల్లలకి రూ.750లుగా ఛార్జీలు నిర్ణయించడమైనదన్నారు. సౌకర్యవంతమైన ఆర్‌టిసి బస్సులో ప్రయాణం చేసి, దైవ దర్శనాలు చేసుకొని, క్షేమంగా గమ్యం చేరాలని, ప్రతి బస్‌స్టేషన్‌లో ఆన్‌లైన్ బుకింగ్‌లో రిజర్వేషన్ సౌకర్యం ఏర్పాటు చేయడమైందని తెలిపారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం శబరిమలై యాత్రికుల కోసం ఏడు రోజులు, తొమ్మిది రోజులు ప్రత్యేక ప్యాకేజీలు ప్రారంభించామని, స్వాములకు కోరుకున్న విధంగా ప్యాకేజీ ఏర్పాటు చేయబడిందని ఆయన తెలిపారు.

కరువు, ధరలు, జ్వరాలు.. జనం బెంబేలు..!

ఓపక్క కమ్ముకున్న కరువు ఛాయలు.. పెరుగుతున్న ధరలు జిల్లావాసులను బెంబేలెత్తిస్తున్నాయి. దీనిపై స్పందించాల్సిన పాలకపక్షం మాత్రం జగనన్న ఆరోగ్య సురక్ష, సామాజిక సాధికారత యాత్ర అంటూ ఆర్భాటపు ప్రచారంలో తలమునకలై జనాన్ని గాలికొదిలేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రబాబు విడుదలతో ప్రతిపక్ష టిడిపిలో కొంచెం హుషారు రాగా, ప్రజాపోరాటాల రథసారథి సిపిఎం ప్రజాప్రణాళిక విడుదల చేయడంతోపాటు జనంలో విస్తృత ప్రచారం చేస్తూ ఈ నెల 15న విజయవాడలో నిర్వహించనున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ జయప్రదానికి కదంతొక్కుతోంది.

ఏలూరు జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, పశ్చిమగోదావరి జిల్లాలో సాగునీటి ఎద్దడి కరువు కమ్ముకునేలా చేస్తోంది. పంటలు ఎండి కనీసం కోతకు కూడా పనికిరాని పరిస్థితి ఏర్పడటంతో గేదెలను మేపుతున్న సంగతి తెలిసిందే. చింతలపూడి మండలంలో బీడువారిన పొలంలో రైతుసంఘం నేతలు మోటారు సైకిళ్ల నడిపి నిరసన తెలపగా, పోడూరు మండలంలో ఎంఎల్‌వి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యాన వాలీబాల్ ఆడి నిరసన తెలిపారు. సమస్య తీవ్రతను ఈ ఘటనలు ప్రతిబింబిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహమూ లేదు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కరువు పరిస్థితులపై జిల్లా అధికారులుగానీని, జిల్లాలోని మంత్రులుగానీ కనీసం సమీక్షించిన దాఖలాల్లేవు. దీంతో కరువు పరిస్థితులు తీవ్రంగా నెలకొన్న చాట్రాయి, చింతలపూడి తదితర మండలాల్లో ఉపాధి లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. దీనిపై ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని అంతా కోరుతున్నారు.

గోరుచుట్టుపై రోకటిపోటులా కరువు పరిస్థితుల నేపథ్యంలో ఆకాశాన్నంటుతున్న ధరలు పేద, మధ్యతరగతి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఉల్లి, టమోటా ధరలే దీనికి నిదర్శనం. ఉల్లి కిలో ధర సెంచరీ దాటుతుందని వ్యాపారులే ఘంటాపథంగా చెబుతుండటం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. దీనిపై అటు ప్రభుత్వం నుంచిగానీ, ఇటు జిల్లాలోని ప్రజాప్రతినిధుల నుంచి కనీస స్పందన లేకపోవడంతో ఇలాగైతే బతికేదెట్టా అని జనం లబోదిబోమంటున్నారు.

ఈ క్రమంలోనే జిల్లాలో వైరల్ జ్వరాలతోపాటు టైఫాయిడ్, డెంగీ విజృంభిస్తుండటం ప్రజలను తీవ్ర వేదనకు గురిచేస్తోంది. వైరల్ జ్వరాలు సోకిన వారు జ్వరం తగ్గినా తీవ్ర నీరసంతో ఇబ్బంది పడుతున్నారు. ఇక డెంగీ నిర్ధారణ పరీక్షలకు సమయం పడుతుండటంతో పరిస్థితి దారుణంగా ఉంటోంది. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో తలమునకలవుతున్న వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది పిహెచ్‌సిల్లో పరిమితంగానే అందుబాటులో ఉంటున్నారు. దీంతో జనం ఆర్‌ఎంపిలను, ప్రయివేటు వైద్యులను ఆశ్రయించి పరీక్షలు చేయించుకుంటున్నారు. దీంతో ఖర్చు తడిసి మోపెడవుతోంది. ప్రజలందరికీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని, మెరుగైన చికిత్స అందించామని పదేపదే గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు డెంగీ, టైఫాయిడ్, వైరల్ జ్వరాల నియంత్రణకు, బాధిత ప్రజలకు చికిత్స అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై మాత్రం నోరు మెదపకపోవడం గమనార్హం. మధ్యతరగతి కుటుంబీకుల్లో సైతం డెంగీ మరణాలు సంభవిస్తున్నాయంటే జ్వరాల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఆర్భాటపు ప్రచారం మానుకుని జిల్లాలో అలుముకున్న కరువు, పెరుగుతున్న ధరలు, విజృంభిస్తున్న జ్వరాలపై అధికార పక్షం, అధికార యంత్రాంగం దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టకపోతే రానున్న ఎన్నికల్లో ఫలితాలపై కచ్చితంగా ప్రభావం చూపుతాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ముమ్మరంగా ప్రజారక్షణ భేరి ప్రచార యాత్రలు

ప్రజాప్రణాళిక విడుదల చేసి ప్రజల్లోకి వెళ్తున్న పోరాటాల రథసారధి ప్రజారక్షణ భేరి పేరిట ఈ నెల 15న విజయవాడలో నిర్వహించనున్న బహిరంగ సభ ప్రచార యాత్రలు జిల్లాలో ముమ్మరంగా సాగుతున్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో జిల్లాస్థాయి ప్రచారయాత్రలు తాడేపల్లిగూడెం, ఆకివీడు నుంచి ప్రారంభించి అన్ని మండలాల మీదుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా నేతలు సిపిఎం ప్రజాప్రణాళికను వివరిస్తూ కేంద్రంలోని బిజెపి రాష్ట్రానికి ఏవిధంగా ద్రోహం చేసిందనేది వివరిస్తుండటం జనాన్ని ఆలోచింపజేస్తుంది. దానికి వత్తాసు పలుకుతూ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం, ప్రతిపక్ష టిడిపి, జనసేన ప్రజలకు ఏవిధంగా అన్యాయం చేస్తున్నాయనేది చెబుతున్నప్పుడు జనం నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రజారక్షణ భేరిలో భాగంగా రాష్ట్ర జాతా ఈ నెల ఐదో తేదీ రాత్రికి ఏలూరు జిల్లా కుక్కునూరు చేరుకుని, ఆరు, ఏడు తేదీల్లో ఏజెన్సీ మండలాలు, చింతలపూడి, ఏలూరు మీదుగా కృష్ణా జిల్లాలోకి ప్రవేశించనుంది. మరో జాతా ఈ నెల ఏడో తేదీ రాత్రికి చించినాడ చేరుకుని నరసాపురం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, ఆకివీడు మీదుగా కృష్ణా జిల్లాలోకి ప్రవేశించనుంది. ఈ జాతాల ప్రచారంతోపాటు 15న విజయవాడలో నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్దసంఖ్యలో జనాన్ని సమీకరించేందుకు సిపిఎం శ్రేణులు ప్రజాక్షేత్రంలో ముందుకు కదులుతున్నాయి.



-వివిఎస్‌వి.ప్రసాద్

సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ శంకుస్థాపన

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శిరీష, అధికారులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ

నూతన రామాలయం ప్రారంభం

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలులో నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామాలయంలో సీతారామచంద్ర, లక్ష్మణ, హనుమ సమేత శ్రీరామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని దాత యలమర్తి భీమశంకరం సమకూర్చారు. దాతల సహకారంతో లక్షలాది రూపాయల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల వాసు బాబు, టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు. వారిని ఆలయ కమిటీ యాజమాన్యం సత్కరించింది. అనంతరం భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు.

రూ.23.29 కోట్ల రుణాలు అందజేత

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

మండలంలోని తుక్కులూరు గ్రామంలో నియోజకవర్గస్థాయి కో-ఆపరేటివ్ రుణ మేళ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేక వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ రూ.23.29 కోట్లు రుణాలుగా లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని నూజివీడు, ఆగిరిపల్లి, చాట్రాయి, ముసునూరు మండలాల్లోని లబ్ధిదారులకు రుణాలను అందిస్తున్నామన్నారు. రుణ గ్రహీతలు ఆర్థిక అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని తెలిపారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి - ముసునూరు

ఇసుక, మట్టి, గ్రావెల్, కొండలు, గట్టులు తవ్వుకోవడానికే తప్ప రైతుల బాధలు పట్టించుకోలేని నూజివీడు ఎంఎల్ఎ ఎందుకని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు. శనివారం మండలంలోని గుడిపాడు గ్రామంలోని రావికుంట చెరువు ఆయకట్టు కింద ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో పంట చేతికోచ్చే సమయానికి సుమారు 20 నుండి 30 ఎకరాల్లో ఎండిపోయిందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయకపోవడంతో రైతులు ఇబ్బందులెదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దే రఘుబాబు, మందలపు ధర్మారాజు, లక్కపాము కాంతారావు పాల్గొన్నారు.

ఎండిపోయిన పొలాలను పరిశీలిస్తున్న నేతలు

'వచ్చే ఎన్నికల్లో ధర్మ యుద్ధం'

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

వచ్చే సార్వత్రిక ఎన్నికలు పెత్తందారి పార్టీలకు, పేదవాడి పార్టీకి జరిగే ధర్మ యుద్ధం అని పోలవరం నియోజకవర్గ వైసిపి పరిశీలకులు విద్య వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కొయ్యలగూడెం మండలం రేపల్లెవాడ ఫంక్షన్ హాల్‌లో వైసిపి శ్రేణులు, ప్రజాప్రతినిధులకు నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సెమినార్‌లో జెడ్‌పిటిసి దాసరి శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

నాటుసారా విక్రేతపై కేసు

ప్రజాశక్తి - టి.నరసాపురం

నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.సురేంద్ర కుమార్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన వ్యక్తి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నాటుసారా అమ్ముతున్నాడనే సమాచారంతో తన సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. అతని వద్ద నుంచి రెండు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

ప్రజాశక్తి - టి.నరసాపురం

చేపలు పట్టడానికి వెళ్ళి ప్రమాదవశాత్తు ఎర్రకాలువ ప్రాజెక్ట్‌లో కాలుజారి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బొర్రంపాలెంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొర్రంపాలెం గ్రామానికి చెందిన జెట్టి సత్యనారాయణ(57) శుక్రవారం 12 గంటల సమయంలో ఎర్రకాలువ ప్రాజెక్టులోకి చేపలు పట్టడానికి వెళ్లాడు. గాలంతో చేపలు పడుతూ ప్రమాదవశాత్తు కాలుజారి ప్రాజెక్టులో పడి మునిగిపోయి మృతి చెందాడు. మృతుని కుమారుడు జెట్టి రవికుమార్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ బి.సురేంద్ర కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

భర్త వేధింపులపై కేసు నమోదు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

భర్త అనుమానంతో చేస్తున్న వేధింపులపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. స్థానిక డాంగే నగర్‌కు చెందిన అందె రాజశేఖర్, జానకికి వివాహం జరిగి 16 ఏళ్ల అయ్యింది. ఇటీవల మద్యానికి బానిసై రాజశేఖర్ తండ్రి చెప్పుడు మాటలు విని అనుమానంతో భార్య జానకిని చిత్రహింసలు పెడుతున్నట్టు ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఉద్యోగ అవకాశం
ఆఫీసు అసిస్టెంట్
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత:
ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తిచేసి కంప్యూటర్‌పై అవగాహన కలిగి ఉండాలి.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
యాడ్స్ డిజైనర్:
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత: ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తి చేసి,
తెలుగు, ఇంగ్లీషు టైపింగ్ వచ్చి పేజీమేకర్/క్వార్క్ ఎక్స్‌ప్రెస్,
ఫోటోషాప్‌లలో ప్రావీణ్యం ఉన్నవారికి ప్రాధాన్యత.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయండి
wgpraja@gmail.com
సంప్రదించాల్సిన నెంబర్లు 94900 99177, 94900 99186

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

సేవా కార్యక్రమాలతోనే ఆనందం

మానవత భీమడోలు అధ్యక్షులు సుగుణాకర్

ప్రజాశక్తి - భీమడోలు

తన తండ్రి, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల న్యాయ కార్యదర్శిగా పనిచేసిన వట్టి వీర వెంకట సత్యనారాయణ శత జయంతి పురస్కరించుకొని నిర్వహించిన సేవా, సంక్షేమ కార్యక్రమాలకు ఆదరణ లభించటం ఆనందదాయకంగా ఉందని మానవత భీమడోలు శాఖ అధ్యక్షులు వట్టి సుగుణాకర్ తెలిపారు. గత రెండు రోజులుగా మానవత శాఖ ద్వారా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా ఆయన విద్యా వ్యాప్తికి సహకరించే క్రమంలో పూళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.35 వేల విలువ గల కంప్యూటర్‌ను అందజేశారు. విద్యా కుసుమాలను అభినందించే కార్యక్రమంలో భాగంగా భువనేశ్వర్‌లో ఐఐటీ చదివి జీవితంలో స్థిరపడిన ఎంఎం పురం గ్రామానికి చెందిన అమజాల అభిరామ్ భవిష్యత్తులో మరికొందరికి సహాయ పడాలన్న ఉద్దేశంతో ప్రోత్సాహక రూపంలో తమ వంతు సహకారంగా రూ.25 వేల నగదు పురస్కారాన్ని ప్రకటించారు. ఈ నేపథ్యంలో యంయం పురంలోని ఆయన నివాసంలో అభిరామ్ తల్లిదండ్రులను సత్కరించి, సదరు మొత్తాన్ని అందజేశారు. ఇదే క్రమంలో ఉన్నత స్థాయి విద్యాభ్యాసం కొనసాగించే క్రమంలో బిఎస్‌సి నర్సింగ్ చదువుతున్న భీమడోలుకు చెందిన బుంగా చంద్రశేఖర్, బి ఫార్మసీ చదువుతున్న యార్లగడ్డ స్పందన ఒక్కొక్కరికి రూ.15 వేల వంతున ఆర్థిక సహాయాన్ని పూళ్ళ హైస్కూల్ వద్ద అందజేశారు. సేవా కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ వ్యాధితో ఇబ్బంది పడుతున్న రోగికి చికిత్స కోసం రూ.5 వేలు అందజేశారు. తన తండ్రి సంస్మరణార్థం 80 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా అధ్యక్షులు టి.మోహనరావు, జిల్లా నాయకులు ఆలపాటి నాగేశ్వరరావు, ఎం.కోటేశ్వరరావు, రమణ, శంకర్‌తో పాటు సామాజిక కార్యకర్త మండే సుధాకర్ పాల్గొన్నారు.

పూళ్ళ హైస్కూల్లో విద్యా కుసుమాలను సత్కరిస్తున్న మానవత శాఖ అధ్యక్షులు, ఇతర సభ్యులు

యుద్ధం నిరసిస్తూ మానవత ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి - చింతలపూడి

ప్రపంచ శాంతి వర్ధిల్లాల్లి అని మానవత స్వచ్ఛంద సంస్థ మండల అధ్యక్షులు పూల్లూరి సోమశేఖర్ అన్నారు. మండలంలో ఇజ్రాయేల్, పాలస్తీనా యుద్ధాన్ని నిరసిస్తూ ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శనివారం ర్యాలీ నిర్వహించింది. మానవత అధ్యక్షులు పుల్లూరి సోమశేఖరా చార్యులు, అడ్వైజరీ కమిటీ సభ్యులు, శ్రీచైతన్య హై స్కూల్ ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ పొట్టి చక్రధర్ రావు ఆధ్వర్యంలో శ్రీచైతన్య హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులచే 'యుద్ధం వద్దు ప్రపంచ శాంతి వర్ధిల్లాలి' అనే నినాదాలతో శాంతి ప్రదర్శన చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మానవత కార్యదర్శి అన్నవరపు రాజారావు, వైస్ చైర్మన్ సామ్యూల్ మాస్టారు, అడ్వైజరీ కమిటీ సభ్యులు అశోక్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సురేంద్ర, మానవత సభ్యులు, ప్రముఖ సామాజిక సేవకులు పెన్మత్స రామరాజు, ఎడ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మండలంలోని 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రారంభించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి కెవిఎన్.పోసారావు తెలిపారు. గురువారం మండలంలో పలు చోట్ల ఆరబోసిన ధాన్యాన్ని మండల వ్యవసాయాధికారి పోసారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ పంట కోసిన తర్వాత ఆరబెట్టుకొని రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. మండలంలో సార్వా 2023-24లో వరిసాగు 13,050 ఎకరాలు సాగు జరిగిందన్నారు. వరిసాగులో 11,000 ఎకరాలలో పిఎల్ఎ 1100 రకం పండించారని తెలిపారు. పిఎల్ఎ 1100 రకం మరొక 15 రోజుల్లో కోతకు వస్తుందన్నారు. అలాగే పేరంపేట, పంగిడిగూడెం, లక్కవరం గ్రామాలలో ఎంటియు 1001, సంపత్ స్వర్ణ వరి పంట రకాలను రైతులు కోతలు ప్రారంభించారన్నారు. ఈ రకాలను రైతులు పచ్చి ధాన్యం కింద అమ్ముకుంటున్నారని తెలిపారు. కాబట్టి రైతులందరూ కోతలు కోసిన ధాన్యాన్ని తేమశాతం 17 శాతం వచ్చేవరకు చూసుకొని, తమ ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా అమ్ముకొని, ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేశారు.

లేఅవుట్లు పరిశీలిస్తున్న తహశీల్దార్ సతీష్

ప్రభుత్వ లేఅవుట్ల పరిశీలన

ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల తహశీల్దార్ పి.సతీష్ పేదలకు కేటాయించిన లేఅవుట్లను శనివారం పరిశీలించారు. పుట్ట దగ్గర, కోత మిషన్ల వద్దనున్న లేఅవుట్లను పరిశీలించి లబ్ధిదారులు వారికి కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని తెలిపారు. కోత మిషన్ వద్ద నుంచి వర్షం నీరు ప్రవహించే వాగు అలైన్‌మెంట్ మార్చి నీటి ప్రవాహానికి ఇబ్బంది కలగజేసే నిర్మాణాలను పరిశీలించారు. వాటిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విఆర్ఓ, సర్వేయర్‌కు సూచించారు. అలాగే ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు స్థలమును, సంత బజార్‌లోని ఆక్రమణలను, వసంత నగర్ కాలనీలోని అక్రమణాలను పరిశీలించారు. ఆక్రమణలపై త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పరిశీలనలో సర్వేయర్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉక్కుర్తి వెంకట్రావు, రుద్ర, శివాజీ పాల్గొన్నారు.

కరెంట్ బిల్లులు సచివాలయంలోనూ కట్టొచ్చు

పోలవరం : విద్యుత్ వినియోగదారులు తమ కరెంట్ బిల్లులను సచివాలయం, ఆన్‌లైన్ ద్వారా కూడా చెల్లించవచ్చని మండల విద్యుత్ శాఖ అసిస్టెంటు ఇంజనీర్ కె.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కరెంట్ బిల్లులు కట్టడానికి పంచాయతీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో విద్యుత్ వినియోగదారులు ఉంటున్నారని నా దృష్టికి వచ్చిందన్నారు. బిల్లులు చెల్లించడానికి ఇబ్బంది పడవలసిన అవసరం లేదన్నారు. విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లు చెల్లించి సహకరించాలని కోరారు.

పేదలకు ఉపయోగకరంగా బీమా : బ్యాంక్ మేనేజర్

ప్రజాశక్తి - మండవల్లి

బీమా పథకాలు పేద కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు స్పష్టం చేశారు. మండలంలోని కానుకొల్లు గ్రామ సచివాలయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల శాఖ ఆధ్వర్యంలో సర్పంచి నాగదాసి థామస్ అధ్యక్షతన సామాజిక భద్రత పథకాలపై శనివారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని పౌరులందరికీ జీవిత బీమా అందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బీమా పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలు మేలు చేసే పథకాలని అన్నారు. ఈ బీమా పథకాలు ఆపద సమయాలలో పేద కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కలిగిస్తాయని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అతి తక్కువ ప్రీమియంతో తీసుకురావడం జరిగిందన్నారు. పిఎంఎస్ బివై పథకానికి సంవత్సరానికి రూ.436, రూ.20 చొప్పున రెండు పథకాలకు కలిపి సంవత్సరానికి రూ.456 చెల్లించి బీమా పొందితే ప్రమాద సమయంలో రూ.2 లక్షల నుంచి రూ.లక్ష వరకు బీమా పొందవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, బీమా పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కరావు, టి.అప్పారావు, బ్యాంకు మిత్రలు జి.మహాలక్ష్మి, జాన్సీరాణి, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు : ఎంఎల్ఎ

63 మందికి పట్టాల పంపిణీ

ఏలూరు టౌన్ : పేదలందరికీ సొంతింటి కల సాకారం చేసే దిశగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని మాజీ ఉపముఖ్యమంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు ఎంఎల్ఎ ఆళ్ల నాని తెలిపారు. స్థానిక 19వ డివిజన్, సుందరయ్య కాలనీకి చెందిన 63 మందికి శనివారం ఆళ్ల నాని చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా పూరి పాకలు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు వారి ఇళ్లపై శాశ్వత హక్కు కల్పిస్తున్నామన్నారు. ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మాణం కోసం రూ.లక్షా 80 వేలు మంజూరు చేస్తామన్నారు. అర్హులందరికీ న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నో ఏళ్లగా ఇళ్ల పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్న సమస్యపై స్పందించి, పట్టాలు మంజూరు చేసిన ఆళ్ళ నానికి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగబాబు, డిప్యూటీ మేయర్‌లు ఎన్.సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాసరావు, తహశీల్దార్ సోమశేఖర రావు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పట్టా అందజేస్తున్న ఎంఎల్ఎ ఆళ్లనాని

అవినీతిరహిత సంస్థల్లో ఎల్ఐసి అగ్రస్థానం

ప్రజాశక్తి - ఉంగుటూరు

దేశంలో అవినీతి రహిత సంస్థలలో ఎల్ఐసి అగ్ర భాగములో ఉందని ఏలూరు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఆర్.మారియో తెలియజేశారు. కైకరంలో ఎల్ఐసి సంస్థ ఏలూరు-2 బ్రాంచ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ కార్యక్రమాన్ని డెవలప్మెంట్ ఆఫీసర్ కూన అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మారియో మాట్లాడుతూ ప్రజలు తమ అవసరాల కోసం లంచాలు ఇవ్వకూడదని, న్యాయబద్ధమైన సేవలను పొందాలని తెలిపారు. భీమడోలు బ్రాంచ్ మేనేజర్ కె.గోవింద్ మాట్లాడుతూ 67 సంవత్సరాల జీవిత బీమా సంస్థ ప్రయాణంలో అవినీతికి తావు లేకుండా ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ఉంగుటూరు మండల పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో ఎల్ఐసి ముందుందని కొనియాడారు. సుందర సీతారామస్వామి ఆలయం గౌరవాధ్యక్షులు ఎండ రామదాసు మాట్లాడుతూ జీవిత బీమా ప్రతి ఒక్కరికి అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాలసీదారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాకు సహకరించాలి

భీమడోలు : పారదర్శకతతో కూడిన ఓటర్ల జాబితా తయారీకి బాధ్యులు తమ వంతు సహకారాన్ని అందజేయాలని ఏలూరు ఆర్‌డిఓ ఎన్ఎస్‌కె.ఖాజావలి కోరారు. ఈనెలలో రెండు రోజులపాటు కొనసాగున్న ఓటర్ల జాబితా ప్రత్యేక శిబిరాలు మండలంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శిబిరాల నిర్వహణ, పరిశీలనకు భీమడోలు వచ్చిన ఆర్‌డిఓ 89, 90వ నెంబర్ పోలింగ్ బూత్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎం.ఇందిరాగాంధీ, డిప్యూటీ తహశీల్దార్ షంషుద్దీన్ ప్రత్యేక శిబిరంలో ఓటర్ల నమోదు కోసం ఫారం ఆరు ద్వారా 217 దరఖాస్తులు, తొలగింపులు కోరుతూ ఫారం 7 ద్వారా 11 దరఖాస్తులు, మార్పులు కోరుతూ 41 దరఖాస్తులు వచ్చాయని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో భీమడోలు విఆర్ఓ వెజ్జు వినయ్ కుమార్ పాల్గొన్నారు.

పోలవరం : మండలంలో ఏర్పాటు చేసిన ఓటర్స్ స్పెషల్ రివిజన్ 2024 కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక ఓటరు నమోదు పోలింగ్ బూత్‌లను పోలవరం తహశీల్దార్ బి.సుమతి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సుమతి మాట్లాడుతూ ఓటర్స్ స్పెషల్ రివిజన్ 2024 కార్యక్రమంలో భాగంగా మండలంలో ఈనెల 4, 5, డిసెంబరు 2, 3వ తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి అమర్నాథ్, విఆర్ఓలు దత్తు, ప్రసాద్ పాల్గొన్నారు.

కోడూరుపాడు భవిష్యత్‌కు గ్యారంటీలో టిడిపి నేతలు

అసమర్థ పాలనతో రాష్ట్రం అంధకారం

ప్రజాశక్తి - ముసునూరు

అవినీతి, అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని అంధకారంగా మార్చిన సైకో పాలనకు త్వరలోనే అంతం తథ్యమని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం గుళ్లపూడి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించేందుకు 'బాబుకు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం దోహదపడుతుందన్నారు. నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణపై దృష్టి సారించాల్సిన పోలీస్ శాఖ ప్రతిపక్ష నాయకులను ఎలా హౌస్ అరెస్టులు చేయవచ్చు అనేదే ఆలోచిస్తుంది కానీ రాష్ట్రం గంజాయాంధ్రప్రదేశ్‌గా మారుతున్న విషయంపై కనీసం దృష్టి సారించడం లేదన్నారు. నేడు మారుమూల ప్రాంతాలకు కూడా గంజాయి సరఫరా అవుతున్నా నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు కళ్లు మూసుకుని కూర్చుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె రఘుబాబు, కొల్లి గంగారామ్, మందలపు ధర్మరాజు, కందుల పిచ్చయ్య, మసిముక్కు సుబ్బారావు, లక్క పాము కాంతారావు పాల్గొన్నారు.

భీమడోలు : టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు శనివారం మండలంలోని కోడూరుపాడులో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధించగానే అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

పథకాలపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

45 రోజుల పాటు ప్రతీ బూత్‌లోను అవగాహన కార్యక్రమం నిర్వహించాలని నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు సూచించారు. టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ప్రచారం నిమిత్తం ప్రారంభించిన 'బాబుకు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంపై టిడిపి మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో టిడిపి ప్రభుత్వం చేకూర్చే లబ్ధి తెలియజేయాలని కోరారు. మండల అధ్యక్షులు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 57 బూతుల పరిధిలో చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శేషు, కార్యదర్శి కుక్కల మాధవరావు, బొమ్మాజీ అనిల్, పాతూరి అంబేద్కర్, సాయిల సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి అనిల్, క్లస్టర్ ఇన్‌ఛార్జి, గొల్లమందల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సుగంధ ద్రవ్యాలపై అవగాహన

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

ఐటిసి కంపెనీ ఆధ్వర్యంలో స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహిళలకు సుగంధ ద్రవ్యాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిత్య జీవితంలో పంటలలో ఉపయోగించే సుగంధ ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. వాటి వినియోగం, ఉత్పత్తి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సత్యనారాయణ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగవరం మండలం, రేలంగి గ్రామానికి చెందిన మర్లపూడి కుమారి పాస్‌పోర్ట్ నెం.S8813373 రేలంగి గ్రామం నుండి తణుకు టౌన్‌కు వెళ్తండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

మర్లపూడి కుమారి
భర్త: రమేష్, డో.నెం.19-194,
రేలంగి గ్రామం, ఇరగవరం మండలం,
ప.గో॥ జిల్లా. సెల్: 63053 19197

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: తాడేపల్లిగూడెం
E.P.No.41/2023
in O.S.No.157/2016

Between:
Karri Daana Reddy ...D.H.R
AND
Katam Radha Krishna, S/o. Gavarayya, Near Ayyappa Vilas, Palabuchiyya Street, Tadepalligudem. ...J.D.R

ఈ నెంబరు ఈ.పి.గ్రంధములో శ్రీ కోర్టు వారు ఆర్డరు 21 రూల్ 22 క్రింద నోటీసును పంపించినప్పటికీ మీరు తీసుకోనకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు Through Substitute ద్వారా పేపరు పబ్లికేషన్ ఆర్డరు 21 రూల్ 22 నోటీసు ఆర్డరు వేసినందున ఈ పబ్లికేషన్ ద్వారా నోటీసు అమలు నిమిత్తం **ది.04-12-2023వ తారీకున ఉదయం గం॥10:30 ని॥ల లగాయితు పై కోర్టులో హాజరు కావలెను. లేని ఎడల పరోక్షముగా తీర్మానించబడునని** ఇందుమూలముగా **తెలియజేయడమైనది.**

THOTA RAMBABU
Advocate, Vijaya Towers,
తాడేపల్లిగూడెం, Tadepalligudem.
04-11-23. Cell: 98483 77437

దావా సమను
మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 92/2018

Between:
గుండాబత్తుల వెంకటేశ్వరరావు ...వాది
VS
యెగుళ్ళ లక్ష్మి సౌజన్య ...ప్రతివాది

TO: Yegulla Lakshmi Sowjanya, D/o. Ganga Rao, C/o. Ganesh Medical Shop, Yadlabazar, Palakol-534 260, W.G.Dist.

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమనులు పంపించినప్పటికి దావా సమనులు అమలు జరిగి వుండలేదు. కావున పై నెంబరు దావా వాయిదా రోజున అనగా **ది. 27-11-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరు అయ్యి మీవాదన దాఖలు చేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షములో దావా తీర్మానం చేయబడును అని ఇందుమూలముగా తెలియచేయడము అయినది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
జి.వి.సుబ్బారావు
పాలకొల్లు, అడ్వకేట్, పాలకొల్లు.
04-11-23. సెల్: 98494 18841

అనుమతి లేకుండా ప్రభుత్వ పాఠశాలలో సినిమా షూటింగ్

స్థానికుల ఆగ్రహం

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

మండలంలోని రావిచర్ల గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో శనివారం సినిమా షూటింగ్ నిర్వహించారు. 'కాలగమనం' సినిమా యూనిట్ సిబ్బంది విద్యార్థులను బయటకు పంపి, తరగతి గదిలో బెంచీలను బయట పాడవేసి సినిమా షూటింగ్ జరుపుకున్నారు. పాఠశాలలో షూటింగ్ జరపటానికి అనుమతులు ఎవరు ఇచ్చారంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలకు రావటంతోనే బయోమెట్రిక్ హాజరు వేసుకుని ఇళ్లకు వెళ్లిపోతున్నారని స్థానికులు ఆరోపించారు. దీనిపై తగు చర్యలు సంబంధిత అధికారులు తీసుకోవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

అవగాహనా సదస్సులో సిఐ

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

విద్యార్థులు చెడు సావాసాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పట్టణ సిఐ మూర్తి తెలిపారు. పట్టణంలోని కోనేరు పేటలోని తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం హాస్టళ్లకు చెందిన కళాశాల విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఎక్కడ వేధింపులు జరిగినా డైల్ 100, దిశ యాప్‌లను వినియోగించాలన్నారు. ఆకతాయిల విషయమై అధ్యాపకులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి ప॥గో॥జిల్లా :: ఏలూరు
ఐ.ఎ.నెం. 191/2023
ఓ.యస్.నెం. 26/2010

Between:
తంగెళ్ళ వెంకటరాంబాబు మరియొక్కరు ...పిటీషనర్లు /వాదులు
మరియు
ఉప్పాల కళ్యాణి వగైరాలు ...రెస్పాండెంట్లు

పిటీషనర్లు /వాదులు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల పిటీషనులో రెస్పాండెంట్లు 15 మరియు 16 వారలు అయిన 15) రాయంకుల సత్యవతి, భర్త: లేటు సోభనాద్రి, 16) రాయంలకుల శ్రీహరి, తండ్రి: లేటు సోభనాద్రి, డో.నెం. 3-354, ధర్మాజిగూడెం, లింగపాలెం మండలం, ఏలూరు జిల్లా వారికి పై నెంబరు గల పిటీషనులో **ది.09-11-2023వ తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును.** లేని ఎడల సదరు పిటీషను ఏకపక్షమున తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
ఏలూరు,
04-11-23. అడ్వకేట్స్, ఏలూరు

<u>శ్రీ కోర్టు వారి పత్రికా ప్రకటన</u>

In The Court Of The 1st Addl. Junior Civil Judge :: Tanuku
O.S.No. 293/2022

Between:
Burugupalli Ramachandra Rao ...*Plaintiff*
AND
Shaik Abdul Kareem ...*Defendant*

TO: Shaik Abdul Kareem, S/o. Shaik Ahmad, Business, Hindustan Agarbathi, Suryalayam Veedhi, Tanuku.

పై నెంబరు గ్రంథంలో వాది మీపై ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం పై దావా చేసినారని అందులో ప్రతివాది అయిన మీరు అనేకసార్లు శ్రీ కోర్టు వారు మీకు కోర్టు ద్వారానూ, తపాలా ద్వారానూ మీకు పంపించిన దావా సమన్లును మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోకుండా కాలయాపన చేసిన కారణంగా సదరు శ్రీ కోర్టు వారు ఇందుమూలముగా సదరు దావా సమన్లును ఈ పత్రికా ప్రకటన ద్వారా దావా సమన్లు ఆర్డరు చేసినందున, సదరు పై నెంబరు గ్రంధము **ది.07-11-2023వ తేదీన మీహాజరు నిమత్తం వాయిదా అయియున్నదని ఆరోజున మీరు వ్యక్తిగతముగా కాని, మీప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెనని,** లేనిచో పై నెంబరు గ్రంధము మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు ఆర్డరు చేయుదురని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా : ది.07-11-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేములపల్లి సుదర్శన శ్రీనివాసరావు
తణుకు, అడ్వకేట్, తణుకు.
04-11-23. సెల్: 94906 29829

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 61/2023

Between:
Plaintiffs:
1) Nuli Seetha Mahalakshmi
2) Nuli Sai Kanaka Harsha Praneeth
(Represented by GPA Holder Nuli Lakshmana Swamy)
AND
Defendants:
1) Karmuri Naga Venkata Ram Kumar, S/o. Venkata Ratnam, D.No. 7-53, Illaparru Road, Siddhantham.
2) Karmuri Naga Venkata Satya Murali Pavan Kumar, S/o. Naga Venkata Ram Kumar, D.No. 7-53, Illaparru Road, Siddhantham.
3) Karmuri Naga Venkata Satya Durga Sai Teja, S/o. Naga Venkata Ram Kumar, D.No. 7-53, Illaparru Road, Siddhantham.
4) Pampana Maheswari, W/o. Srinivas, D.No. 1-9, Rapaka, Iragavaram Mandal, W.G.Dt.,

<u>వాది తరపున వేయించిన ప్రకటన</u>

పై నెంబరు దావాలో వాదులు వారి తరపున మరియు 1వ ప్రతివాది యితర Creditors తరపున Representative Capacity లో 4వ ప్రతివాది పేర 1 to 3 ప్రతివాదులు వ్రాసిన ది. 2-5-2022వ తేదీన క్రియ దస్తావేజు చెల్లదని డిక్లేర్ చేయించి 1వ ప్రతివాది యొక్క యితర Creditors మరియు వాదులు సదరు ఆస్థిపై ప్రొసీడ్ అయి వారి బాకీలు వసూలు చేసుకొనుటకు హక్కు కలదని దావా వేసినారు. 1 to 3 ప్రతివాదులు దావా సమన్లు తీసుకొనకుండా Evade చేయుచున్నారు. అందువలన యీ పబ్లికేషన్ తేదీ లగాయితు నెల రోజులలోగా 1 to 3 ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట హాజరై Vakalat దాఖలు చేయించని యెడల పరోక్షమందు తీర్మానించబడును.

తణుకు **డి.రాధ**
ది.05-11-2023 అడ్వకేటు, తణుకు